RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 172 పేజీలు: 08 ఆదివారం07 డిసెంబర్ 2025




## తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజా గొంతుక డెస్క్ వీకెండ్ కావడంతో ఐటీ ఉద్యోగులు అధిక సంఖ్యలో చెన్నై, బెంగళూరు వంటి నగరాల వైపు ప్రయాణించే అవకాశం ఉండటంతో ముందస్తుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఐటీ ఉద్యోగులతో పాటు ఇతర ప్రయాణికులకు కూడా ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక సర్వీసులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బస్సులు శనివారం సాయంత్రం 4.30 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరనున్నట్లు ఆర్టీసీ వెల్లడించింది.

## పేదలకు ఇళ్లు ఇవ్వని కేసీఆర్




ప్రజా గొంతుక డెస్క్ నిజాం రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్లగొండ ప్రాంతం అని అన్నారు. నల్లగొండ గాలికి, నీటికి పోరాట పటిమ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఓటు అనే ఆయుధంతో గడీలను బద్దలు కొట్టారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముందుకు వెళుతున్నామని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేశామని తెలిపారు. తెలంగాణలో తప్ప దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా పేదలకు రేషన్ దుకాణం ద్వారా సన్నబియ్యం ఇవ్వడం లేదని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రమైనా గుజరాత్‌లో కూడా సన్నబియ్యం ఇవ్వడం లేదని గుర్తుచేశారు. దేవరకొండ నుంచి మీద నుంచి బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మీరిచ్చారో.. ఇందిరమ్మ ఇండ్లు మేమిచ్చామో గ్రామాల్లోకి వెళ్లి తేల్చుకుందామని సవాల్ చేశారు. పదేళ్లు అవకాశం ఇస్తే.. రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్నారని మండిపడ్డారు. అందుకే అంతా ఏకతాటిమీదకు వచ్చి తెలంగాణ ప్రజలను పట్టిపీడించిన నాయకులను ఓడించామని తెలిపారు



## కేసీఆర్‌కు ఛాన్స్ ఇస్తే ముంచే రోజులే గతి

ప్రజా గొంతుక డెస్క్ మంచి రోజులు వస్తాయని కేసీఆర్ కలలు కంటున్నారని, అదెప్పటికీ జరగదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అయినా మరోసారి కేసీఆర్‌కు ఛాన్స్ ఇస్తే రాష్ట్రానికి వచ్చేది మంచి రోజులు కాదని, ముంచే రోజులేనంటూ రేవంత్ ఎద్దేవా చేశారు.తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పాలన సాగుతోందని, బీఆర్ఎస్ హయాంలో అంతా సంక్షోభమేనంటూ చురకలంటించారు

## కొత్త లేబర్ కోడ్‌లపై కేటీఆర్ ఆగ్రహం

ప్రజా గొంతుక డెస్క్ సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందే.. తిప్పికొట్టాల్సిందేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు తెలిపారు.కొత్త లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా భారీ ఉద్యమం చేపడతామని ప్రకటించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ కలిసి కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటాయని మండిపడ్డారు. కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు.



## రూ.5వేలకె ఈ-సైకిళ్లు

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో 'స్వచ్ఛాంధ్ర', 'స్వర్ణాంధ్ర' పథకాల క్రింద 5వేల ఇ-సైకిళ్లను మొదటి విడతగా అందుబాటులోకి తెస్తున్నారు.సైకిళ్ల ధర రూ.23,999 కాగా, రూ.5,000 ముందుగా చెల్లించగానే మిగతా మొత్తం బ్యాంక్ లోన్ ద్వారా సులభంగా చెల్లించవచ్చు. సైకిల్ ఉపయోగించడం ద్వారా పెట్రోల్ ఖర్చు తగ్గిపోతుంది, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు వాయు, శబ్ద కాలుష్యం కూడా తగ్గుతుంది.





## 24 గంటల్లో డబ్బులు తిరిగి ఇచ్చేయండి

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వం ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థకు అల్టీమేట్ జారీ చేసింది.. ప్రయాణికుల సమస్యలు తీర్చేందుకు డెడ్ లైన్ పెట్టింది.24 గం టల్లో ప్రయాణికులకు పెండింగ్ లో టికెట్ డబ్బులు తిరిగి ఇవ్వాలని, 48 గంటల్లో లగేజీని వారి ఇంటికి డెలివరీ చేయాలని ఆదేశించింది. ఇండిగో సంక్షోభంతో దేశంలో పెరిగిన ధరలను అరికట్టేందుకు ఛార్జీల లిమిట్స్ ను విధించింది.



## అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నరేవంత్ రెడ్డి



ప్రజా గొంతుక డెస్క్ విజయోత్సవాల పేరిట ప్రభుత్వ ధనం దుబారా చేస్తూ.. చేసింది లేక, చెప్పుకునేది లేక గప్పాలు కొట్టిండని విమర్శించారు. గ్లోబల్ సమ్మిట్ అంటూ, విజన్ 2047 అంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న రేవంత్ రెడ్డి , ముందు రైతులకు యూరియా సరఫరా చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.వ్యవసాయ ప్రణాళికను గాలికి వదలి రైతులు, మహిళలు, వృద్దులు అందర్నీ యూరియా కోసం గంటల కొద్దీ క్యూ లైన్లలో నిలబెడే పరిస్థితి తెచ్చావని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. మీ దుర్మార్గ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07
డిసెంబర్ 2025

# పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకంచేసినసింగరేణివిశ్రాంతఉద్యోగుల సంఘం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం శనివారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి సంస్థలో దశాబ్దాల పాటు పనిచేసి సంస్థ అభివృద్ధి కొరకు పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి కోల్ ఇండియా విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 10000 ఇవ్వాలని దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా చూడాలని పెద్దపెల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం పట్ల సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేస్తూ, ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ గతంలో 1998లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి కీర్తిశేషులు కాక గడ్డం వెంకటస్వామి గారి కృషి వల్లనే సింగరేణి మరియు కోల్ ఇండియాలో మూడవ బెనిఫిట్ గా దాదాపు ఆరు లక్షల పైలుకు మంది బొగ్గు విశ్రాంత ఉద్యోగులు ఈ రోజున కోల్ మైన్స్ పెన్షన్ పొందుతున్నారని పేర్కొన్నారు, కానీ గత అగ్రిమెంటులో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుకూలంగా పెన్షన్ పెంచాలని ఒప్పందం ఉన్న కేంద్ర ప్రభుత్వం కానీ కోల్ ఇండియా యజమాన్యం కానీ మరియు సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు కానీ ఒక పైసా కూడా పెంచిన పాపాన పోలేదని ఆవేదన వెలిబుచ్చినారు. సింగరేణిలో వేలాదిమంది విశ్రాంత ఉద్యోగులకు 350 500 నుంచి 1000 రూపాయల మాత్రమే పెన్షన్ పొందుతున్నారని దీంతో వారి కుటుంబాలు మనగడ ఎలా సాగుతుందో ఒకసారి కేంద్ర ప్రభుత్వం కోల్ ఇండియా యజమాన్యం మరియు సీఎంపీఎఫ ట్రస్ట్ బోర్డు మానవత దృష్టి తో ఆలోచించి గత 28 సంవత్సరాల నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను పెంచే విధంగా తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు.అదేవిధంగా మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రివర్యులు కీర్తిశేషులు కాక గడ్డం వెంకటస్వామి గారి స్ఫూర్తితో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విశ్రాంత బొగ్గు ఉద్యోగులకు కనీస పెన్షన్ 10000 ఇవ్వాలని రెండు సార్లు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం హర్షణీయం అని, ఎంపీ చేస్తున్న పోరాటానికి సింగరేణి మరియు కోల్ ఇండియా లోని దాదాపు ఆరు లక్షల మంది విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అదేవిధంగా విశ్రాంత బొగ్గు ఉద్యోగులు పెన్షన్ దారులు ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతాలు ధన్యవాదాలు తెలియజేసినారు. కనీస పెన్షన్ 10000 పెరిగే వరకు పోరాడాలని మీ వెన్నంటే లక్షలాదిమంది బొగ్గు విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ దారులు ఉంటారు అని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న,,ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు గూడ రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, చిప్పరామస్వామి, మామిడాల సత్యనారాయణ, కోట చంద్రమౌళి, అడిచెర్ల రాజేశం, పనాస లింగయ్య, మునిమడుగుల రాజయ్య, చొప్పదండి బాబు, బ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా మిర్యాలగూడ శాస్త్ర

### పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:06 నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ లో గల శాస్త్ర పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు29.11.2025 న ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్ధిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కగా అలరించారు ఈ కార్యక్రమంలో 4క్లాస్ పీ ఈ టి గా రేపాల ధార్మిక్ మరియు రేపాల జశ్వంత్ 7 క్లాస్ డ్రాయింగ్ ఉపాధ్యాయుడుగా అలరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు

## ప్రతి ఒక్కరు సమాజ సేవలో పాల్గోనాలి....




తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలెమాయే హింద్ అధ్యక్షులు,నాజీమ్ దారుల్ ఉలూమ్..ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:06 నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలో గల మర్కస్ మస్జిద్ మస్జిదే మునవ్వర మస్జీద్ పుణ:నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలెమాయే హింద్ అధ్యక్షులు, నాజీమ్ దారుల్ ఉలూమ్ నల్గొండ,జనాబ్ హజరత్ మౌలానా సయ్యద్ ఏసానుద్దీన్ ఖాస్మి విచ్చేశారు వీరితోపాటుగా నల్గొండ మిర్యాలగూడ దేవరకొండ మత పెద్దలు హాజరయ్యారు.జనాబ్ మౌలానా ఏసానుద్దీన్ ఖాస్మి తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలేమాయే హింద్ అధ్యక్షునిగా ఎన్నికై మొదటిసారిగా మన హాలియా కు విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి అభినందించారు. కార్యక్రమం అనంతరం అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిస్సహాయులైన వృద్దులకు దుప్పట్లు పంపిణి చేశారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చటం నిరాశ్రయులైన వృద్ధులకి సేవ చేయడానికి ప్రతి ఒక్కరు సమాజసేవలో పాల్గోనాలని కోరారు అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం వారి సేవా స్ఫూర్థి యువతకు ఆదర్శం అమీర్ అలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలి మాట్లాడుతూ పెద్దలు జనాబ్ మౌలానా ఏసానుద్దీన్ ఖాస్మి తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలేమాయే హింద్ హాలియా పట్టణం కి వచ్చిన సంధర్భంగా వారికి ఆత్మీయ సన్మానం చేయడం వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించడం వారి దువా (ప్రార్దన) మాకు లభించటం సంతోషంగా ఉంది అన్నారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## భావితరాలకు స్ఫూర్తిదాయకం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. రాపోలు రాములు




మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ నందు దేవేందర్ ఫేస్ 2కాలనీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భూషీ.భగవంత్ గౌతమ్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి సారయ్య ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమానికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ చైర్మన్ చైర్మన్ రాపోలు రాములు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ దానగళ్ల అనిత యాదిగిరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. రాపోల్ రాములు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ రాజ్యాంగ నిర్మాత ,ఎంతోమంది జీవిత లలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి, సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించడంలో ముఖ్యపాత్ర వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన అందరికీ స్ఫూర్తి అని వారిని ఆదర్శంగా తీసుకొని మనం ముందుకెళ్లాలన్నారు. దాన గళ్ళ యాదగిరి మాట్లాడుతూ నిజమైన నాయకుని ఎన్నుకోవాలంటే ఓటు హక్కును ఉండాలి.పేద ధనిక సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించి మనకు మనమే నిజమైన నాయకులను ఎన్నుకునే విధంగా గొప్ప ఆయుధాన్ని మనకు అందించారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో దుర్గయ్య ,కొండ శ్రీనివాస్, ఉపేందర్ ,మల్లెపాక శంకర్, మంచినీళ్ల శ్రీనివాస్ ,ముత్యాలు, ,లక్ష్మణ్ ,అబ్దుల్ కలాం, నవీన్ , మల్లెపాక శేఖర్ కాంత్ ,సైరా యూత్ అధ్యక్షులు భీమ్ ,కాలనీ యూత్ అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొనడం జరిగినది



## డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం అశ్వాపురం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక నియోజకవర్గం డిసెంబర్/6 అశ్వాపురంమండల కేంద్రంలో దళిత నాయకులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భూక్య చందులాల్ చందులాల్లి.. లిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ, మాల మహానాడు నాయకులు కాల్వ సంసోన్, మేకల భాస్కర్ బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, దళిత నాయకులు కొమ్ము రాంబాబు, మిర్యాల బాలకృష్ణ, కంపాటి నారాయణ, శెట్టిపల్లి శేఖర్, మురికిపూడి అశోక్ ఇరుగు వెంకట ఇరుగురమణ



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ,వర్ధంతి వేడుకలు మండల దళిత యువశక్తి యువజన సంఘం మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు ఎర్రవండ్ల రాములు,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,మార్కెట్ చైర్మన్ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు నాగని వెంకట్ రాములు,మాజీ ఎంపిటిసి వార్వాల అంజిలయ్య,గ్రామ ప్రధాన కార్యదర్శి శివని వెంకటయ్య,దళిత సంఘం ముఖ్య నాయకులు, సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి


### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. తుంగతుర్తి రవి



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ,సంఘసంస్కర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన మహనీయ సేవలను స్మరించుకుంటూ పీర్జాదిగూడ మున్సిపల్ అధ్యక్షులు తుంగతుర్తి రవి గణేష్ నగర్ కాలనీ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ, “డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులకు భద్రతనిచ్చే గొప్ప పత్రం. ఆయన చూపిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలు దేశ అభివృద్ధికి దారిదిశలు. మీకు నచ్చిన నాయకుడు ఎన్నుకునే విధంగా ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్. మనసులో ఉన్న పేదరికం జయించాలన్న ఆర్థికంగా ఎదగాలన్న చదువు ద్వారానే సాధ్యమని గొప్ప వ్యక్తి వారి . అలాంటి గొప్ప వ్యక్తిని మనం ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తిని కొనసాగిస్తూనే రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగన్న గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్,జగన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనుల వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### మంచిర్యాల డిసిసి అధ్యక్షులు.రఘునాథరెడ్డి




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి దేశ సేవలను స్మరించుకున్నారు. సి ఎస్ పి ఏరియాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, ప్రపంచంలోనే బాధ్యతయుత ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉండే విధంగా రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మేధావి డా. బి. ఆర్. అంబేద్కర్ గారని, బాల్యం నుంచి తాను జీవించి ఉన్నంత కాలం దేశ%శీ%, అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్, పలిగిరి కనకరాజు, యాకుబ్ అలీ, నక్క శ్రీను, సంఘ రవి,శనిగరపు రామన్న,రామకృష్ణ,ఎల్పుల మల్లేష్,గోళ్ళ మల్లేష్,కనుకుట్ల కనకయ్య, రామస్వామి,సరేష్,ఆలేటి వెంకటేష్ మహిళా నాయకురాళ్లు పుష్ప, దీప, శారదా,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న, న్యాయకోవిధుడు , రాజ్యాంగ నిర్మాత - అంబేద్కర్ ఆశయ సాధనలో సాగుదాం.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 06 డిసెంబర్ 2025.చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజున అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్నే వెంకన్న కార్యక్రమాన్ని నిర్వహించారు.మొదట డా. బీఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశా జ్యోతి డా.బీఆర్ అంబేద్కర్ మహనీయుడని, స్వరాష్ట్ర ఏర్పాటునకు అంబేద్కర్ ముందు చూపే కారణమని, డా. అంబేద్కర్ భారతరత్న , న్యాయకోవిధుడు, రాజ్యాంగ నిర్మాతగా అనేక సేవలందించారని, అంబేద్కర్ ఆశయ సాధనలో సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో: మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ , సొసైటీ చైర్మన్ మురహరి రవి , మాజీ కోఆప్షన్ మెంబర్ రఫీ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి , మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్ , జున్నుతుల మహేందర్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ కుమారస్వామి,ధరావత్ శ్రీను.మాజీ సర్పంచులు కుండే మల్లయ్య ,గుగులోతు లాలు. భూక్య కిషన్. రసమల సతీష్. రాములు. పార్టీ నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలో సిపిఐ సర్పంచ్ అభ్యర్థి స్వరూప జంపన్నకు ప్రజాదరణ వెల్లువ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/6ం



ప్రచారంలో వేగం పెంచిన పగిడిపల్లి స్వరూప గెలుపు ఖాయమంటున్న పార్టీనాయకులుఅశ్వాపురం,మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి సిపిఐ అభ్యర్థిగా లేడీ పర్స్ గుర్తు బరిలో ఉన్న పగిడిపల్లి స్వరూప జంపన్న ప్రచారం హోరెత్తిస్తోంది. గ్రామంలోని ప్రతి వీధిని సందర్శిస్తూ, ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, మీ సమస్యలకు పరిష్కారమే నా గెలుపు అని స్వరూప జంపన్న ప్రజలను అభ్యర్థిస్తున్నారు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడుతూ, వారి స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టమైన హామీ ఇస్తున్న ఆయన ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గతంలో మొండికుంట గ్రామంలో సిపిఐ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. ప్రస్తుతం గ్రామాన్ని నిలదీస్తున్న అనేక సమస్యలు పరిష్కారం కావాలంటే, తెలంగాణ జన సమితి అండగా నిలుస్తున్న సిపిఐ అభ్యర్థి స్వరూప జంపన్న గెలవాలి. మా అభ్యర్థి గెలుపు ముమ్మాటికి ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థి స్వరూప జంపన్న మాట్లాడుతూ, ఈ గ్రామం నాదే, మీరే నా బలం. మీ ఇంటి బిడ్డగా, గ్రామాభివృద్ధిని ఏకైక లక్ష్యంగా పెట్టుకుని స్వచ్ఛమైన పాలన అందించడానికి బరిలో నిలుస్తున్నాను. అవినీతి రహిత పరిపాలనతో మొండికుంటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను. ఒక అవకాశం ఇవ్వండి,మన ఊరి రూపురేఖలను మారుస్తాను అని ప్రజలనుద్దేశించి తెలిపారు. తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు పగడాల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి జరగా



# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకులు పాషా , బోడ స్వామి, కాంగ్రెస్ పార్టీ లో చేరిక

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్. ) , 06 డిసెంబర్ 2025.వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో, చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన , పాపయ్యపేట గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు పాషా మరియు బోడ స్వామి , బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి , నేడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ , మండల మైనార్టీ అధ్యక్షుడు అమీర్ , పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య , పాపయ్య పేట సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పరి వీరస్వామి , ఖాజా పాషా , బోడ బాలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 06 డిసెంబర్ 2025.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం , మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో , ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని , మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి బైరి సరళ ఆధ్వర్యంలో , ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట శివానంద్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలు గూర్చి సదరం సర్టిఫికెట్ క్యాంపులు , అలవెన్స్ పొందడం లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని బైరి సరళ మేడం మాట్లాడుతూ , విద్యాశాఖ తరఫున అందిస్తున్న కృత్రిమ పరికరాలు , టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ , ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ క్యాంపులను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు ప్రతి రోజు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి. ఎం. పాపమ్మ. పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ. బి. ప్రభాకర్ రావు , సి.హెచ్ .రాము ఎమ్మార్సీ సీవో ఎం .అశోక్ , సి ఆర్ పి స్వామి , మెసెంజర్ యాదగిరి మరియు దివ్యంగా విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నిడమనూర్ మండల కేంద్రంలో అనుముల ఈశ్వరచారికిఘననివాళి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:06బీసీ రిజర్వేషన్ల 42 శాతం ఇస్తానని గవర్నమెంట్ చెప్పి కోర్టు తీర్పుతో ఇవ్వలేకపోవడంతో మనోవేదనకు గురై హైదరాబాదులో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని మూడు రోజులపాటు హాస్పిటల్లో ప్రాణాలతో పోరాడి మరణించడం జరిగినది నా చావుతోనైనా అన్ని రాజకీయ పార్టీలు బిసి రిజర్వేషన్ల 42/కొరకు పోరాడవలసిందిగాకోరుతున్నాము ఈ సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున అతనికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది మరియు స్వర్ణకార సంఘం వారు తమ షాపులను బందు చేసి నిరసనను వ్యక్తం చేసినారు ఇట్టి కార్యక్రమంలో విశ్వనాధుల రమేష్ చారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వబ్రాహ్మణ బిడ్డ మరణించడంతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేసినారు ఈ బీసీ ఉద్యమంలో మరో విశ్వబ్రాహ్మణ బిడ్డ మరణించడం చాలా బాధాకరం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాణి రమేష్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు అనుమల నర్సింహ చారి యువ నాయకులు కొండోజు కృష్ణమాచారి కాసోజు కృష్ణమాచారి నారావతుల వెంకటాచారి ముఖరోజు జ్ఞానేశ్వర్ విశ్వనాధుల మదనాచారి శ్రీపాద రమణ తొడిమెళ్ళ నాగాచారి వెంకటాచారి కాలే వసంతరావు ముజ్జ అనిల్ కుమార్ వాడపు శ్రీను తదితరు



# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 06 డిసెంబర్ 2025. చెన్నారావుపేట మండలం , జల్లి గ్రామంలో పింగిలి ఇంద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ , ఇటీవల మరణించారు. వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని , వారి కుమారుడు పింగిలి రజనీకర్ రెడ్డి ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ , చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ , జక్క రవి , ఇరుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హిల్ కాలనీ లో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన శాసనసభ్యులు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:06 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పాల్గొనడం జరిగింది.



# హెచ్.ఏ.ల్ లో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

బాలానగర్ డిసెంబర్ 06 ( ప్రజా గొంతుక )బి.ఆర్. అంబేద్కర్ హెచ్.ఏ.ల్ అఫీసియేటింగ్ జి యం మనీష్ తివారి హెచ్.ఏ.ల్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ హెచ్.ఏ.ల్ పరిశ్రమ సౌత్ గేట్ వద్ద ఉన్న భరతరత్న బాబాసాహెబ్ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 69వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెచ్.ఏ.ల్ అఫీసియేటింగ్ జి యం మనీష్ తివారి హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన ను ఆదర్శంగా తీసుకుని యువత సమాజానికి బడుగు బలహీన వర్గాల కు సేవ చేయాలని పిలుపు నిచ్చారు.అంబేద్కర్ అందరివారు అని కొందరివారు కాదు అని వారు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రచించి అందరికి సమాన హక్కులు ఇచ్చారని,ఆయనకు ఉన్న జ్ఞానాన్ని చూసి ప్రపంచ దేశాలు ప్రపంచ మేధావిగా గుర్తించాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీమ్ హెచ్. ఆర్. సూర్యకుమార్ రౌత్, హెచ్ ఆర్ చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, రాము, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కన్వీనర్ కె. వేంకటాద్రి,గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, ఏస్సీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు ఎస్. టి. అసోసియేషన్ అధ్యక్షులు చూడమన్, ప్రధాన కార్యదర్శులు తిమ్మయ్య, కిషన్ నాయక్, బి.యం.ఎస్ నాయకులు వెంగలరావు, శ్రీధర్, శ్రీనునాయక్, ఉమశంకర్, భారతి,పల్లవి,జయశ్రీ, విద్యాసాగర్, మంజుల, భాస్కరావు, క్రాంతికుమార్,శ్రీనివాస్, చలం, జోగారావు, నాగేశ్వర్ రావు, లక్ష్మణ్, ఉప్పలయ్య, విజయ్,సురేష్,ఆంజనేయులు,మహేందర్, నాగార్జున,ప్రవీణ్,వెంకటపతి, అజయ్, మల్లేష్,అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు, వివిధ అసోసియేషన్స్ నాయకులు కార్యవర్గ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07
డిసెంబర్ 2025

## పింగిలి ఇంద్రమ్మ కుటుంబాన్ని

### పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 06 డిసెంబర్ 2025.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో పింగిలి రాజు గారి తల్లి ఇంద్రమ్మ , ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. దశదిన కార్యక్రమం లో పాల్గొని , నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ , మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## 8న భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణలో పాల్గొనండి



– రామకోటి రామరాజుగజ్వేల్ డిసెంబర్ 06 ( ప్రజా గొంతుక ) డిసెంబర్ 8న భద్రాచల దేవస్థానంలో శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్ని (పునర్వసు) పురస్కరించుకొని సోమవారం ఉదయం భద్రాచల దేవస్థానం ఆధ్వర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భకరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరు వేలాదిగా పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామనామం అజేయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. రామ నామాన్ని మించిన నామం మరొకటి లేదన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించి తరించాలన్నారు.

## ప్రజా సమస్యలే నా ముందున్న కర్తవ్యం



వలిగొండ డిసెంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని గోపరాజు పల్లి కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి సలిగంజి వృద్వి అన్నారు శనివారం ప్రతి ఇంట ఓటర్లను కలుస్తూ మన గ్రామంలో సమస్యలు వాటి అన్నింటిపై నాకు పూర్తిగా అవగాహన ఉందని మీరు పెద్ద మనసుతో ఆశీర్వదించి గెలిపిస్తే ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఆయన అన్నారు భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని ఆయన అన్నారు

## పదవి కోసం కాదు ప్రజల సంక్షేమమే నా కర్తవ్యం



వలిగొండ డిసెంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మండల పరిధిలోని నా తాళ్ల గూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కవిడే లలిత ఐలయ్య అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు. స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఆరోగ్యం.పౌష్టికాహారం పై శ్రద్ధ వహించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅంజుబాక గ్రామంలో హెచ్ఐవీ, సిఫిలిస్ పరీక్షా శిబిరం – అవగాహన కార్యక్రమం. భద్రాద్రి కొత్తగూడెం,దుమ్ముగూడెం మండలం అంజుబాక గ్రామంలో హెచ్ఐవీ మరియు సిఫిలిస్ పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు ఆరోగ్య మరియు పౌష్టికాహారం ప్రాధాన్యంపై గ్రామస్తులకు వివరించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి సూచనలు ఇచ్చారు. ఎఫర్ట్ సంస్థ సిబ్బంది కల్లూరి గోపి మాట్లాడుతూ, "దుమ్ముగూడెం మండలంలోని 44 హ్యాబిటేషన్లలో ఎఫర్ట్ సంస్థ ఆరోగ్యం, పౌష్టికాహారం రంగాల్లో పనిచేస్తుంది. గర్భిణుల డెలివరీలు ఆసుపత్రుల్లోనే జరిగేలా చూడటానికి అంగన్వాడీ, హెల్త్ డిపార్ట్మెంట్లతో కలిసి పని చేస్తుంది. అలాగే ఐదేళ్లలోపు పిల్లలకు సమతుల పౌష్టికాహారం అందేలా కమ్యూనిటీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం"అని తెలిపారు. ఈ సందర్భంగా సెక్యూర్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ హరికృష్ణ హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి మార్గాలు, నిరోధక చర్యలపై అవగాహన కల్పించారు. ఎఫర్ట్ సంస్థ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సదుపాయాల వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి,సెక్యూర్ ప్రాజెక్ట్ మేనేజర్ హరికృష్ణ,జిఎన్ఎమ్ పద్మ, ఏఎన్ఎంలు కరుణ,వీరభద్రమ్మ,ఎఫర్ట్ సంస్థ సిబ్బంది కల్లూరి గోపి,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, గర్భిణీలు మరియు కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం



లింగస్వామి గౌడ్వలిగొండ డిసెంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి గ్రామంలో నేను చేసిన సేవలను గుర్తించి నన్ను గెలిపించాలని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని లింగరాజు పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొడిగే లింగస్వామి గౌడ్ అన్నారు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎవరి సమస్యనైనా పరిష్కారం కోసం కృషి చేస్తానని గ్రామంలోని సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకువచ్చి గ్రామ సమస్యలను నెరవేరుస్తానని అన్నారు లింగరాజు పల్లి గ్రామ ప్రజలు నాకు ఒకసారి అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు



## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్ చౌటుప్పల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గ్రామీణ వైద్యులు. చౌటుప్పల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు సమాన అవకాశాలు మరియు సమాన గౌరవం ఉండాలి అని నమ్మి జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసిన మహా వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు ఆయన చూపిన మార్గం మనకు ఇప్పటికీ ఎప్పటికీ వెలుగునిస్తుందని అజ్ఞానాన్ని జ్ఞానంతో చేయించాలని ఆయన అన్నారు. అన్యాయాన్ని ధైర్యంతో ఎదిరించాలని సమాజాన్ని ఐక్యతతో ముందుకు నడిపించాలని అన్నారు. ప్రతి మనిషిని మనిషిగా గౌరవించాలని ఆయన బోధలు చెబుతున్నాయని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాటలో ప్రతి ఒక్కరు నడవాలని సుధాకర్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య,జోనల్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి, గౌరవాధ్యక్షులు గంగాపురం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్ కందగట్ల నరసింహ,పరమేష్ మైలారం ఉదయ్ తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## మంగంపేట గ్రామపంచాయితీ ఏకీగ్రీవం



– సర్పంచ్ అభ్యర్థి గా బి.వెంకటేష్ –ఉప సర్పంచ్ గా బి.రామన్న జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం మంగంపేట గ్రామపంచాయితీ ఏకాగ్రీవం తీర్మానించిన.. గ్రామ ప్రజలు, యువత,గ్రామ పెద్దల సమక్షంలో సమ్మ తితో గ్రామ అభివృద్ధికై ఏకాగ్రీవం తీర్మా నం చేయడం జరిగింది. మరియు 8 మంది వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ ఏకగ్రీవ తీర్మానంలో గ్రామ సెక్రెటరీ గాయత్రి, ఫేస్ టు రిటర్నింగ్ ఆఫీసర్ దావీద్, తదితరులు ఉన్నారు.




## సద్దలోనిపల్లి గ్రామ పంచాయితీ ఏకగ్రీవం

– సర్పంచ్ అభ్యర్థి గా బెల్లం నరసింహులు– ఉప సర్పంచ్ గా పోతుల నరసింహులు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామ పంచాయితీ ఏకగ్రీవం తీర్మానిం చిన..గ్రామ ప్రజలు,పెద్దలు,సమక్షంలో సమ్మతితో, గ్రామ అభివృద్ధికై ఏకగ్రీవం తీర్మానం చేయడం జరిగింది. మరియు 8 మంది వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ ఏకగ్రీవ తీర్మానంలో గ్రామ సెక్రెటరీ రేణుక, పేస్టు రిటర్నింగ్ ఆఫీసర్ శ్యామ్ మరియు గ్రామ పెద్దలు తదిత రులు ఉన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన పాశం సంజయ్ బాబు ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన చైర్మన్ పాశం సంజయ్ బాబు ముదిరాజ్. నా ఎన్నికకు సహకరించిన మంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలామోని శ్రీకాంత్ మరియు గంగానమోని శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



– గ్రామ సర్పంచ్ గా బెల్లం నరసింహులు, గ్రామ ఉప సర్పంచ్ గా పోతుల నరసింహులు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఈ గట్టునుంటావా .... ఆ గట్టునుంటావా...

పెద్దపులి నాగారంలో వేడెక్కిన రాజకీయం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... రోజురోజుకు వేడెక్కుతున్న రాజకీయం... పోటాపోటీన ప్రచారాలు... బిజెపి పార్టీ తరపున కుండే కుమార్ బరిలో ఉండగా.. కాంగ్రెస్ పార్టీ తరఫున కుండే ఈశ్వరయ్య, టిఆర్ఎస్ పార్టీ తరపున బండారి లింగం ముదిరాజ్, స్వతంత్ర అభ్యర్థులుగా.. పాతర్ల సత్యనారాయణ, పల్నాటి యాదయ్య నేత, పల్నాటి అశోక్ నేత, సర్పంచ్ బరిలో ఉన్నారు... గ్రామంలో హామీల వర్షం కురిపిస్తున్న నాయకులు... గ్రామం లో మొత్తం ఒక పండుగ వాతావరణం నెలకొంది.. మహేశ్వరం నియోజకవర్గం లో మూడో విడత రావడంతో.. నాయకులు.. ఆలోచించి అడుగులు వేయడం జరుగుతుంది ప్రచారంలో భాగంగా సోషల్ మీడియాను వాడుకుంటున్న నాయకులు.. వార్డు మెంబర్లు సైతం.. పెద్ద ఎత్తున హామీలు వార్డు సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది డిసెంబర్ 17వ తారీఖున జరిగే పోలింగ్లో మరి విజేతగా ఎవరు ఉండబోతారు అని ఆసక్తికరంగా గ్రామ ప్రజలు వేచి చూడడం జరుగుతుంది.. ఈ విషయం అలా ఉండగా.. ప్రజలు మాత్రం.. అభివృద్ధి ఎవరైతే చేస్తారో.. ప్రజల సమస్యలు.. తీర్చే వ్యక్తి గ్రామంలో ఎప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తి కావాలని అలాంటి వారికే ఓటు వేస్తామని స్పష్టంగా ఉన్నట్లు అర్థమవుతుంది ఇప్పటివరకు 9 మంది సర్పంచులు మాజీలుగా మిగిలిపోవడం జరిగింది..10వ సర్పంచ్ గా వస్తారో అని వేచి చూస్తున్నా గ్రామ ప్రజలు



# దళితులకు రాష్ట్ర ప్రభుత్వంలో

సరైన ప్రాతినిధ్యం కల్పించాలి .టిపిసిసిఎస్సిసెల్ కన్వీనర్ మోహన్ ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్: దళిత నాయకుల హక్కులు, గుర్తింపు పార్టీలో వారు చేసిన సేవగాను, పార్టీలో వారి భాగస్వామ్యంపై కీలక వినతిపత్రాన్ని టిపిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ హెచ్ఆర్ మోహన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది మోహన్ కాంగ్రెస్ పార్టీ లోగడ పది సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన ప్రతి దళిత నాయకుడు, ముఖ్యంగా ఎస్సీ విభాగంలో సేవ చేసిన సీనియర్ కార్యకర్తలు, పార్టీ బలోపేతానికి తమ జీవితాన్ని అంకితం చేసిన గ్రామస్థాయి నాయకులకు ప్రభుత్వంలో గానీ, పార్టీలో గానీ సముచిత స్థానం ఇవ్వడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు.తెలంగాణలోని 33 జిల్లాల్లో దళిత కాంగ్రెస్ నాయకులు, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, పార్టీ అభ్యున్నతిలో సేవలకు తగిన గౌరవం, బాధ్యతలు, రాజకీయ స్థానం కల్పించాలనే విజ్ఞప్తి చేశారు.మోహన్ సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించిన వేయం నరేందర్ రెడ్డి సానుకూలంగాపార్టీ కోసం నిజాయితీగా కష్టపడ్డ ప్రతీ నాయకుడిని, ముఖ్యంగా దళిత నాయకులను, ప్రభుత్వం, పార్టీ రెండింటిలోనూ తగిన స్థాయిలో గుర్తించి బాధ్యతలు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మోహన్ ప్రభుత్వ సలహాదారూ నరేందర్ రెడ్డి కికృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీను,టి పి సిసి ఎస్సిసెల్ సెక్రాజ్ కుమార్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుకాల్వ మల్లేష్, దళిత నాయకుడురాచమల్ల జగన్, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచిగా ఒక్క అవకాశం ఇవ్వండి..



బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాలే క ృష?య్య గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా ప్రజలు ఆదరించి నన్ను గెలిపిస్తే ఎల్లపుడూ గ్రామానికి అండగా ఉండి సేవ చేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థిగా మాలే క ృష?య్య గౌడ్ గ్రామ ప్రజలను వేడుకున్నారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో గ్రామ సర్పంచిగా ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివ ృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు.మన గ్రామంలో సమస్యలు తెలిసిన వాడిని మీరు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామానికి సేవ చెయ్యడంమే ప్రథమ లక్ష్యంగా పెట్టుకొని మీ ఇంటి పెద్ద కొడుకుగా నన్ను ఆశీర్వదించి ఓటేయండి.మీ అందరి చల్లని దీవేనాలే నాకు శ్రీ రామ రక్ష అన్నారు.తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద మనసుతో అలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశల వారీగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివ ృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు పని చేస్తానని తెలిపారు.పార్టీలకు అతీతంగా తాను పని చేస్తానని పేర్కొన్నారు.ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం నాకు కల్పించాలని కోరారు.



# బిఆర్ఎస్ నుండి నుండి కాంగ్రెస్ లోకి చేరిక

ప్రజాగొంతుక (పాపన్నపేట డిసెంబర్ 6)మండల కేంద్రమైన పాపన్న పేట కు చెందిన మైనార్టీ నాయకుడు నిజాముద్దీన్ బరాసా పార్టీ నీ విడి కాంగ్రెస్ పార్టీ లోకి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు రామతీర్థం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనారోగ్యంతో మ ృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబసభ్యులను పరామర్శించేందుకు వెళుతూ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లింగంపేట పావని నరేందర్ గౌడ్ ను సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కలిసి అభ్యర్థి గెలుపుకు కార్యకర్తలు అందరూ క ృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందరరేగా బరాస మైనార్టీ నాయకులు నిజాంమొద్దీన్, సుంకరి శివయ్య, సామెల్, ను పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.




## అంబేద్కర్69వ వర్ధంతి సందరరేగా ఘనంగా నివాళు

# లర్పించిన కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా మల్లాపూర్ లోని డా బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిపూల మాల వేసి స్థానిక నాయకులతో కలిసి నివాళులుఅర్పించడం జరిగినది. అనంతరం దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో సామాజిక న్యాయంద్వారా స్థానిక సంస్థల నుండి మొదలై అసెంబ్లీ పార్లమెంట్ ఇలా అనేక రంగాల్లో రిజర్వేషన్ కల్పించడం ద్వారా అన్ని రంగాల వార్లు వారి వారి రంగాల్లో ముందుకు దూసుకెల్లడానికి భారత రాజ్యాంగం ఒక దిక్సూచిగా పని పనిచేసింధని చెప్పవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యవజన సంఘం సభ్యులు కర్రె శంకర్, మెంద రఘువరన్, పర?టి నరేందర్, పిజి సుదర్శన్, హనుమండ్ల విజయ్, పర?టీ ప్రసాద్ లజితేందర్,పేగుడా నర్సింహ, తునికి నర్సింహ, తునికి సురేష్, తునికి బాలచందర్ స్థానిక నాయకులు తిగుళ్ల శ్రీనివాస్, ఫైళ్ల ప్రవీణ్ కుమార్, శివ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు




# రాయికల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక

## తనిఖీ చేసిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ శనివారం రాయికల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందరరేగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి పరిశీలించారు.ఈ సందరరేగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడి తో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి క ృషి చేయాలని సూచించారు.అనంతరం అల్లిపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు అదనపు ఎస్పీ వెంట డిఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్ , ఎస్.ఐ సుధీర్ రావు ఉన్నారు.



# గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

భీమారం మండల ప్రజా గొంతుకు ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: భీమారం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి అయిన ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు స్థానిక సర్పంచి ఎన్నికల్లో పోటీచేశారు. గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ప్రతి వాడకు ఏ సమస్య ఉన్న అన్ని విధాలుగా సమస్యలు పరిష్కారానికై అహర్నిశలు క ృషి చేస్తానని అదేవిధంగా త్రాగునీరు, డ్రైనేజీలు, లైటింగ్ వంటి అనేక సమస్యలు తమ ద ృష్టిలో ఉన్నాయని ప్రజలు ఈసారి బీసీ వాదం బలంగా ఉన్నందున బీసీ బిడ్డ అయిన నన్ను ఆశీర్వదించాలని అదేవిధంగా ఆశీర్వదించి గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని కోరారు



# ఆశీర్వదించి గెలిపించండి

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 06)సూర్యాపేట: మండల పరిధిలోని తాళ్ల ఖమ్మంపాడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పల్స జానయ్య గౌడ్ ని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి కోరారు. గ్రామంలో శనివారం సర్పంచ్ అభ్యర్థి పల్స జానయ్య గౌడ్ ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గతంలో గ్రామ సమగ్రాభివ ృద్ధికి తోడ్పాటును అందించామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు, 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్, రెండు వందల యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, అమలు చేసిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో హై స్కూల్ భవనం, దేవాలయాలు, రోడ్లు, బ్రిడ్జి నిర్మాణం, ప్రతి ఇంటికి త్రాగునీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. మాజీ సూర్యాపేట శాసనసభ్యులు వేదాసు వెంకయ్య హయాంలో గ్రామంలో విద్యుత్ కొరత లేకుండా సబ్ స్టేషన్ నుకూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సర్పంచ్ అభ్యర్థి పల్స జానయ్య గౌడ్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే ప్రభుత్వ సహకారంతో గ్రామంలో నెలకొన్న అపరిష్క ృత సమస్యల పరిష్కారానికి క ృషి చేసి గ్రామ అభివ ృద్ధికి తోడ్పడతానని తెలిపారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగ్గారావు, ఏడో వార్డు అభ్యర్థి తుమ్మల సైదులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లేష్, శేఖర్,మధు, నోముల నాగయ్య, క ృష?మ్మ, కస్తాల సైదులు, తదితరులు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దువ్వనపల్లి ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/6 పినపాక మండలం, దుగినేపల్లి గ్రామం ఎస్సీ.కాలనీలో ..సందరరేగా పున నివాళులు అర్పించిన అంబేద్కర్ యుత..ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందరరేగా అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పంతగాని సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ఇంత స్వేఛగా తిరుగుతున్నామంటే దానికి కారణం అంబేద్కర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగింది.దేశంలో అంటరాని తనానికి , కుల నిర్మూలన కి ఎంతగానో క ృషి చేయడం జరిగింది.అని చెప్పడం జరిగింది. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ యూత్, అంబేద్కర్ గౌరవ సలహా దారులు , అంబేద్కర్ కార్యవర్గ సభ్యులు , గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం06 డిసెంబర్ 2025

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జింకల కృష? ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)**



దండు మల్కాపూర్ గ్రామ ప్రజలకు నా యొక్క విజ్ఞప్తి గ్రామ ప్రజలు అందరు ఒక సారి అలోచించి గమనించగలరని మిమ్మల్ని కోరుకుంటున్నానని చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జింకల కృష? ముదిరాజ్ కోరారు.గ్రామ ప్రజలకు ,యువకులకు , యువజన సంఘాల వారికి , పొదుపు సంఘాల సభ్యులకు మహిళలకు మేధావులకు మరియు గ్రామం లోని అన్ని వర్గాల ఓటర్ మహాశయులకు నా యొక్క నమస్కారములు తెలియజేస్తున్నాను.నేను జింకల కృష? అనే నేను మీ అందరికి విజ్ఞప్తి చేసే ముఖ్య విషయాలు అలాగే నేను మన గ్రామంలో ఒక రాజకీయ నాయకునిగా మన దండు మల్కాపూర్ లో ముందుండి చేయించిన అభివృద్ధి ముఖ్యమైన కార్యక్రమాలు ఏమనగా మొదటిగా1: మన ఎస్సి కాలనీ ఇందిరమ్మ గడ్డ ఏరియా లో ఎల్లమ్మ గుడి కట్టాలి అని ఎస్సి కాలనీ ముఖ్య నాయకులు , పెద్దలు నన్ను కలిసి మాట్లాడారు..వెంటనే నేను ఎల్లమ్మ గుడి కోసం భూమి ఇచ్చాను.. గుడి అభివృద్ధి కోసం సహకారం చేశాను. 2.మన ఊరు లోని దేవుని గుట్ట జాతర శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి ముందర "కట్టేతో ఉన్న ద్వజస్థంభం "దాదాపు గా 60 సంత్సరాల క్రితం పడిపోయిందని మన పూజారి రఘుపతి పంతులు మాకు చెప్పడం జరిగింది.వెంటనే నేను రఘుపతి పంతులు చేత ఒక ముహూర్తం పెట్టించి,కీసర దగ్గర " రాతి ద్వజస్థంభం " తయారు చేయించి మన ఊరిలోని పెద్దమనుషులు అందరి సహకారంతో "అంగరంగ వైభవంగా " ప్రతిష్ట చేయించి పెద్ద ఎత్తున జాతర చేశాము. 3.దేవుని గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరలో లైట్ల కోసం ఊరిలో నుండి కరంట్ స్థంబాలు వేయించి.. ట్రాన్సపార్మర్ పెట్టించడం జరిగింది. 4.మన ఊరులోనికి రావడానికి రెండవ దారి బాగుంటుంది అని భోయినోళ్ల దొడ్ల కాడినుండి ముస్లిం కాలనీ వరకు సిసి రోడ్డు దగ్గర ఉండి పట్టుబట్టి వేయించాను.. 5.సాయిరామ్ క్లబ్ సభ్యులు నా సోదరులు నీకు అన్ని విధాలుగా అండగా ఉంటాము.మాకు భవనం కట్టించాలి అని అడిగారు.. వెంటనే సాయిరాం క్లబ్ భవనం పట్టుబట్టి సాంక్షన్ ఆర్డర్ చేయించాను.. 6.మన యాదవ సోదరులు యాదవ భవనం కావాలి అని అడిగారు.. యాదవ భవనం సాంక్షన్ ఆర్డర్ చేయించడం జరిగింది.. 7.మన పొదుపు సంగం మహిళల కోసం మహిళా భవనం సాంక్షన్ ఆర్డర్ చేయించుకొన్నాము. 8.మన ఎస్సి సోదరుల కోసం ఎస్సి కమ్యూనిటీ హాల్ 20 లక్షలు సాంక్షన్ ఆర్డర్ చేయిస్తే కొంత మంది స్వార్థం కోసం పెండింగ్లో పెట్టించారు. 9.నేను శ్రీ శ్రీ అందోల్ మైసమ్మ టెంపుల్ చైర్మన్ గా ఉన్నప్పుడు అక్కడ శ్రీ బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎంపీ తో బస్ షెల్టర్ నేను దగ్గర ఉండి కట్టించాను. 10.మన గౌడ సంగం నాయకులను మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ దగ్గరకి తీసుకొనివెళ్లి గౌడ సంగం భవనం కావాలి అని అడిగాము.అయన వెంటనే ఆర్డర్ ఇస్తాను.. కానీ నాకు మీరు ఒక మాట ఇవ్వాలి అన్నారు. దానికి నేను ఒప్పుకొని , సరే అని చెప్పండి అన్నాను.అప్పుడు ఆయన వెంటనే మీ మల్కాపూర్ పెద్ద చెరువు కట్టవెంబటి ఈతచెట్లు పెట్టించండి అని కండిషన్ పెట్టారు. నేను ఒప్పుకొని మన పెద్ద చెరువు కట్టవెంట 700 వందల ఈత చెట్లు , 400 వందల ఖజ్జూర చెట్లు నా సొంత ట్రాక్టర్ లో చిన్నకొండూరు నుండి తెప్పించి నాటించడం జరిగింది.. 11.రైతుల కోసం రైతు సంగం కమ్యూనిటీ హల్ సాంక్షన్ ఆర్డర్ చేయినుచుకొన్నాం. 12.గ్రామపంచాయతీ భవనం సాంక్షన్ ఆర్డర్ చేయించుకొన్నాం. 13.మా ముదిరాజ్ సోదరుల కోసం ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ 10 పది లక్షలు సాంక్షన్ ఆర్డర్ చేయించి కట్టించుకొన్నాము. 14.మన ఊరు పెద్ద చెరువు కట్ట రిపేర్ మరియు చెరువు పూడిక చేయించుకొన్నాము. 15.మన శేషురాసు కుంట కట్ట రిపేర్ మరియు పూడిక తీయించికొన్నాము. 16.మన ఊరు ముదిరాజ్ సంగం నుండి హైవే రోడ్డు వరకు చెరువు నిండినా సరే పోవడానికి, రావడానికి మట్టి రోడ్డు వేయించాము. 17.మన ఊరు లో చాలా మందికి సీఎం రిలీఫ్ పండ్ సాంక్షన్ చేయించాము. 18.కల్యాణ లక్ష్మి చెక్కులు ఇప్పించాము. 19.మన దండు మల్కాపూర్ గ్రామం లో నైట్ హాల్ట్ బస్సుల గురించి కొట్లాడి మరీ రెండు బస్సులు కోఠి డిపో నుండి మల్కాపూర్ వరకు నైట్ హాల్ట్ బస్సులు వెహించాము. మన ఊరిలో ఎవ్వరు బస్సులు ఎక్కడం లేదు కలెక్షన్ రావడం లేదు అని బంధు చేసారు. 20.తెలంగాణా ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్నప్పుడు.. 2013 వ సంత్సరం లో హరీష్ రావు ని మన ఊరికి తీసుకొచ్చి మన ఊరి బస్ స్టాప్ దగ్గర తెలంగాణా తల్లి విగ్రహం నా సొంత ఖర్చులతో పెట్టించి దివంగత సాయిచందు గారితో పెద్ద ఎత్తున మీటింగ్ ఏర్పాటు చేసాను. 21.దండు మల్కాపూర్ గ్రామం లో సిసి. కెమెరాలు ఏర్పాటు కోసం 25,000/- రూపాయలు ఇచ్చాను. 22.మన గ్రామం లో మహిళలకు స్వచ్చంద సమస్త నుంచి కుట్టు మిషన్ శిక్షణ ఇప్పినించాను.. 23.మన గ్రామం లోని రజక సంఘానికి మడేల్ గుడికి స్థలం ఇప్పించి నా సొంత డబ్బులతో పెన్సింగ్ ఏర్పాటు చేయించాను.. 24..గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ ఇప్పించాను. 25.దూప దీప నైవేద్యం స్కీం కింద మన ఊరు శ్రీ రామలింగేశ్వర స్వామి మరియు శివాలయం గుడికి పూజలు చేయడానికి మన పూజారికి నెలకు అప్పుడు లెక్క ప్రకారం 6,500/- కొట్లాడి మరీ మంజూరు చేయించాను.తెలంగాణా ఉద్యమం జరిగిన అన్ని రోజులు మన మల్కాపూర్ గ్రామంలో ధూమ్ ధామ్ కార్యక్రమాలు ,, జాతరలా జరిపించాను నేను నాతో పాటు పది నుండి మొదలు వంద , రెండు వందల మంది వరకు వెంట తీసుకొని తెలంగాణా లో మేము అన్ని జిల్లాలో జరిగిన మీటింగ్ లకు ధూమ్ ధామ్ కార్యక్రమాలకు నా సొంత ఖర్చులతో వెళ్లివచ్చాము.పైన చెప్పిన పనులు నేను మరియు నాతోపాటు తెలంగాణా ఉద్యమంలో కష్టపడి పనిచేస్తూ ఎంతో మంది సోదరులు నాకు అన్ని రకాలుగా సహకారం చేసిన నాయకులు ఉన్నారు.మేము అందరము కలిసి ప్రతి రోజు మన మల్కాపూర్ గ్రామం అభివృద్ధి కోసం బాధ్యతగా భావించి సొంత పనులు పక్కన పెట్టి ఒక ఉద్యమం లాగా పని చేసాము.. అప్పుడు ఉన్న ఎం ఎల్ ఏ కూసుకంట్ల ప్రభాకర్ రెడ్డి వెంటపడి మరి మేము అడిగిన పని అయ్యేవరకు పట్టువదలని విక్రమార్కుడులా పనులు చేయింకున్నాము.తెలంగాణా ఉద్యమంలో ఎంత గట్టిగా కొట్లాడమో మన గ్రామ అభివృద్ధి కోసం అంత గట్టిగా పని చేయించుకొన్నాము..ఇప్పుడు మన దండు మల్కాపూర్ గ్రామం సర్పంచ్ అభ్యర్థి బిసి జనరల్ రిజర్వేషన్ వచ్చింది కావునా నేను మన గ్రామ ప్రజలు అందరిని కోరుకుంటున్నాను.. ఇప్పుడు కూడా మన గ్రామ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తాను.అందరూ నన్ను సపోర్ట్ చెయ్యాలి అని కోరుకుంటున్నాను దయచేసి నన్ను సర్పంచ్ గా గెలిపించగలరని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జింకల కృష? ముదిరాజ్ కోరారు.



## ప్రజా సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 (ప్రజాగొంతుక) : ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మంజీర డైమండ్ హైట్స్ లో స్థానిక ప్రజా సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందరరేగా కాలనీ వీదుల్లో పర్యటించి అక్కడి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తమ కాలనీలో భూగర్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కోరారు. ఈ సందరరేగా కార్పొరేటర్ తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందరరేగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ, బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ రషీద్, మంజీర డైమండ్ హైట్స్ కాలనీ వాసులు పిఆర్. రావు, రాకేష్, అర్జున్, ఫణి సుందరాచారి, సీనియర్ నాయకులు శేఖర్, శ్రీశైలం, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, మంజీర డైమండ్ హైట్స్ వసూలు, మహిళలు, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేశవ నగర్, గోపనపల్లి తండాలో కార్పొరేటర్ సొంత నిధులతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం



శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 (ప్రజాగొంతుక) : ప్రజా శ్రేయస్సుకే కమ్యూనిటీ హాళ్లు అని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. కేశవ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం, అలాగే గోపనపల్లి తండాలోని ఈదమ్మ పోచమ్మ ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సొంత నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ హాళ్లు ప్రజలకు సమావేశాలు, పూజా కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉండేలా రూపకల్పన చేపడుతాయన్నారు. ప్రాంత ప్రజల దీరకాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, ప్రతి బస్తీ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజా శ్రేయస్సు, సంక్షేమం, సామూహిక కార్యకలాపాలకు కమ్యూనిటీ హాళ్లు కీలక కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని బస్తీల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి ప్రజల అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మహిళా సంఘాలు, సీనియర్ సిటిజన్ గ్రూపుల సమావేశాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కమ్యూనిటీ హాల్లో మంచినీటి సౌకర్యం, శుభ్రత, లైటింగ్, శానిటేషన్ వంటి ప్రాథమిక వసతులను ప్రమాణాలతో అందించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నామని పేర్కొన్నారు. బస్తీ వాసుల సూచనలు, అవసరాలను పరిగణలోకి తీసుకుని హాళ్ల నిర్మాణం చేపడతామని, ప్రజలతో నేరుగా సమన్వయం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి సమానంగా జరగాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందించే నిధులతో పాటు సొంత నిధులను కూడా వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశవ నగర్ బస్తీ వాసులు, గోపనపల్లి తండా వాసులు, సీనియర్ నాయకులు, స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిసెంబర్ 9 న తెలంగాణ విద్యార్థి విజయ దివాస్ ను విజయవంతం చేయండి

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పిలుపు హైదరాబాద్ డిసెంబర్ 6 ప్రజా గొంతుక డెస్క్విద్యార్థుల త్యాగాల పునాదుల మీదనే డిసెంబర్ 9 న యూపీఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందరరేగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అవుతున్నట్లు నాటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ప్రకటించడం జరిగింది. ఆ సందరాన్నీ పురస్కరించుకొని డిసెంబర్ 9న తెలంగాణ విద్యార్థి విజయ దివాస్ గా జరుపుతున్నమ ని తెలంగాణ ఉద్యమకారుల విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్. కంచర్ల బద్రి అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ, కేసీఆర్ కరీంనగర్లో తలపెట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేసి, ఖమ్మం కు తరలించిన క్రమంలో కేసీఆర్ నిరాహార దీక్షను మధ్యలోనే విరమిస్తున్నట్లు ప్రకటించడంతో ఉస్మానియా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తూ ఆర్ట్స్ కాలేజ్ నుండి %అఎఎ% వరకు ర్యాలీని ప్రారంభించి, కేసీఆర్ శవయాత్ర చేశారని, ర్యాలీగా వెళుతున్న విద్యార్థులపై పోలీసులు లాటిచార్జి చేయడం భాష్పా వాయుగోలాలను ప్రయోగించడంతో ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని పేర్కొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు సూర్తీ దాయకం



మాజీ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిరెబల్ శ్రీను ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగాన్ని సూర్తీదాయకంగా తీర్చిదిద్దిన సుప్రసిద్ధ ప్రపంచ మేధావి డా.బీఆర్ అంబేద్కర్ క ృషి శ్లాఘనీయమని మాజీ ఏఐసిసి సభ్యులు,యువ నాయకులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సీ సెల్, ఐఎన్ టియుసి పట్టణ అధ్యక్షుడు వల్దాసు శ్రీను (రెబల్) అధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని ఖమ్మం రోడ్డు సమీపంలోని విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ చిన్న కుటుంబంలో పుట్టిన స్వశక్తిగా ఎదిగి ప్రపంచ నాయకునిగా ఏదిగారు.బావితరాలకు మార్గదర్శిగా నిలిచారు. భారతదేశానికి రాజ్యాంగానికి అందించిన మహెూన్నత వ్యక్తి, అత్యంత మేధా సంపత్తి కలిగిన గొప్ప దార్శనికుడు డా.అంబేద్కర్ అని అన్నారు. వారి జీవితం మొత్తం దేశానికి, అణగారిన పేద బడుగు బలహీన వర్గాల కోసం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగ పితామహుడు, ప్రపంచ మేధావి అంబేద్కర్ బాటలో ప్రజలు పయనించాలని అన్నారు. కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా జీవించాలని సూచించారు.కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా వైపు అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. అంబేద్కర్ క ృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధనకు క ృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, పిడమర్తి నాగరాజు(డి ఆర్), ,బొజ్జ సంజయ్, పిడమర్తి ఉపేందర్,చింత మల్ల రమేష్,కుమ్మరికుంట్ల వేణు,నాగుల వాసు,రుద్రంగి రవి,చింత వెంకన్న, పందిరి మల్లేష్, సాజిత్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# మన శంకర వరప్రసాద్ సినిమా

## అందరినీ సర్ప్రైజ్ చేస్తుంది.అనిల్ రావిపూడి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన శంకర వరప్రసాద్'గా ఈ సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు. కథానాయకుడు చిరంజీవి ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా గురించి దర్శకుడు ఒక ఈవెంట్లో మాట్లాడారు.'మన శంకర వరప్రసాద్ అందరినీ సర్ప్రైజ్ చేస్తుందన్నారు.గత సంక్రాంతి కంటే ఈసారి డబుల్ బొనాంజ ఉంటుంది. చిరంజీవిని మనం ఎప్పటి నుంచో చూడాలనుకుంటున్న పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు ఎంతో నచ్చిన జానర్. ఆయన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నటించి 20 ఏళ్లు దాటింది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఆయన ఈ జానర్తో రానున్నారు. గతంలో ఇలాంటి కథల్లో ఆయన ప్రేక్షకుల ముందుకు వచ్చి ఎన్ని బ్లాక్బస్టర్లు అందుకున్నారో తెలిసిందే. ఈ సినిమాతో చిరంజీవి అందరినీ సర్ప్రైజ్ చేయనున్నారు. ఇప్పటికే 'మీసాల పిల్ల'సూపర్ హిట్ అయింది. త్వరలోనే ఇంకో సాంగ్ విడుదల చేయనున్నాం.షూటింగ్ పూర్తవ్వగానే ప్రచారాన్ని ప్రారంభిస్తాం.ప్రేక్షకుల ఆదరణతోనే ప్రతి సంక్రాంతికి ఒక సినిమాతో పలకరిస్తా" అని అనిల్ రావిపూడి చెప్పారు.



# ఘనంగా అంబెడ్కర్ వర్ధంతి వేడుకలు.

ప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూర్ (డిసెంబర్06) :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ 69 వ వర్ధంతి వేడుకలు మండలంలోని నీరుకుల్లా గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబెడ్కర్ విగ్రహానికి నీరుకుల్లా మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్ మాజీ ఎంపీటీసీ హర్షం వరుణ్ గాంధీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాల మహానాడు జిల్లా నాయకులు పసుల లక్ష్మీనారాయణ రెవెన్యూ ఉద్యోగులు మేడ ప్రవీణ్, వంగేటి సత్యనారాయణ పూలే విగ్రహాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి, ఆత్మకూరు మండల జర్నలిస్టు వంగేటి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు ఆర్షం అశోక్ పలువురు గ్రామ ప్రజలు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా ఘన నివాళి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 06 ( ప్రజా గొంతుక ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నేషనల్ దళిత సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు అధ్యక్షతన ఆదర్శనగర్ ఆడిటోరియంలో ఘనంగా అంబేద్కర్ కి నివాళులు అర్పించి రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన మన రాజ్యాంగం నిర్మించిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం దళితులపై దాడి చేస్తుందని రాజ్యాంగాన్ని మార్చి మను వాదాన్ని ప్రవేశ పెట్టాలని ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుందని గత ప్రభుత్వం దళితులను పట్టించుకోలేదని అన్నారు. సమాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ బీసీ రిజర్వేషన్ అమలు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు.రాజ్యాంగం ప్రకారం పేదవాడికి న్యాయం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు, జాతీయ ఉపాధ్యక్షులు బాబురావు, రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు మూడు ఐలయ్య గౌడ్,అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు అవిజే జమ్స్, దళితసేన దళిత సేన ప్రధాన కార్యదర్శి వై బాలరాజు, రాష్ట్రీయ దళిత సేన జాతీయ మహిళ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, యువజన విభాగం అధ్యక్షులు ఆనంద్ బాబు,126 కాంగ్రెస్ అధ్యక్షులు కే గణేష్ 127 కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బి శివకుమార్, మాధవి రాణి,కమల, దళిత నాయకులు హనుమకొండ ప్రేమ్ కుమార్, విజయ భాస్కర్ రావు,సిద్ధయ్య,బూరుగు రవి, కళాకారుల శంకర్ బ ృందం సంస్కృతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం




టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుమలపురి రవిబాబు ప్రజా గొంతుక న్యూస్,(డిసెంబర్ 06)సూర్యాపేట:ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి రాజ్యాంగ ఫలాలు ప్రతి వర్గానికి దక్కేల చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టిపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనుమలపురి రవిబాబు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అంబేద్కర్ ఆశించిన విధంగా సంక్షేమ ఫలాలు అందించేందుకు క ృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితవాడలో పుట్టి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించాడన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర?, మాల మహానాడు నాయకులు తలమల్ల హసేన్, ఎర్రమళ్ళ రాములు, పంగరెక్క సంజయ్, కాంగ్రెస్ నాయకులు అనుముల పూరి రాజీవ్, రాకేష్, సైదిరెడ్డి, అశోక్, సందీప్, నాగరాజు, అశోక్, వెంకటేష్, రావుల వెంకట్, కోలా మహేష్, రావుల సాయి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాళులర్పించిన ఆర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి...

తరిగొప్పుల ప్రజా గొంతుక ప్రతినిధితరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి పాల్గొని తరిగొప్పుల చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులర్పించడం జరిగినది, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారతరత్న, భారతదేశ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారతదేశ అతిపెద్ద రాజ్యాంగానికి కట్టుబడి భారతదేశ ప్రజలమందరము కులాలకు, మతాలకు, అతీతంగా ఆ మహనీయుని స్మరించుకోవాలని, అదేవిధంగా మనమందరం రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని ఈరోజు ఈ విధంగా తరిగొప్పుల గ్రామ సర్పంచిగా నిలబడే అర్హత కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తనకు దక్కిందని నాలాంటి ఎంతోమంది స్త్రీలకు భారత రాజ్యాంగం ఎన్నో అవకాశాలను విద్యా, ఉద్యోగంలో, ఇలాంటి ఎన్నో అవకాశాలను రాజ్యాంగం వల్ల మనకు కల్పించినటువంటి అంబేద్కర్ ని స్మరించుకోవడం ఎంతో ఆనందకరమని, అదే విధంగా తరిగొప్పుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నన్ను అధిక మెజారిటీతో గెలిపించాలని విన్నవించుకోవడం జరిగినది, ఈ కార్యక్రమంలో తరిగొప్పుల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తుంది : కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 (ప్రజాగొంతుక) : సేంద్రియ గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యతివ్వాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మస్జీద్ బండ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'వరం' ఆర్గానిక్ స్టోర్ ను శనివారం కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని, గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు ప్రస్తుతం మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవని అన్నారు. నిర్వాహకులు మురళి కుటుంబ సభ్యులను ఆర్గానిక్ స్టోర్ ను ఏర్పాటు చేసినందుకు అభినందించారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత పాటిస్తూ.. సరసమైన ధరలకు సరకులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంతోష్ రెడ్డి, పవిత్ర, లక్ష్మి, నారాయణ, దీపక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా

## నివాళులు అర్పించిన కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 (ప్రజాగొంతుక) : రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గ ృహకల్ప సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది వేసి, సమాజానికి అనేక హక్కులను అందించిన అంబేద్కర్ గారి సూర్తీని స్మరించుకున్నారు. జోహార్ అంబేద్కర్, కొనసాగిస్తాం అంబేద్కర్ ఆశయాలను అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ, జయ, హరి, కుమారి, కళ్యాణి, దేవి, నరసింహ రావు, రెడ్డి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామక ృషా?పూర్ ఠాగూర్ నగర్ కు చెందిన సుల్తాన్ శ్రీనివాస్ తండ్రి పేరు పోషం, వయస్సు:-48 సవంత్సరాలు, అంగడి బజార్ మార్కెట్లో అతిగా మద్యం సేవించి మ ృతి చెందినాడు మ ృతుడి భార్య సుల్తాన్ స్వరూప పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం తన భర్త అతిగా.మద్యానికి బానిసగా మారిపోయి ఎలాంటి పని చేయకుండా ఉంటున్నాడని,తేదీ:- 14 తారీకు ఉదయం 05:00 గంటలకు ఇంట్లో నుండి బయటికి వెళ్లిపోయి తిరిగి రాలేదని, అదేరోజు మధ్యాహ్నం 12:00 గంటలకు నేను బస్సులో గోదావరిఖని వెళ్తుండగా నా భర్త అంగడి బజార్ వద్ద నాకు కనబడినాడనీ, నేను తేదీ:- 05-12-2025 రోజున తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి నా భర్త ఇంటిలో కనపడపోయేసరికి నా భర్త కోసం రైల్వే స్టేషన్ అంగడి బజార్ వద్ద వెతికాను,ఆ తర్వాత రాత్రి 08:00 గంటలకు నా భర్తతో పాటుగా కూలీ పనిచేసే చంటి అను వ్యక్తి నా వద్దకు వచ్చి నీ భర్త అంగడి బజార్ వద్ద కొత్తగా కడుతున్న మార్కెట్లో కింద పడిపోయి ఉన్నాడని చెప్పగా నేను, ఇంకా కొంతమంది కలిసి వెళ్లి చూసేసరికి నా భర్త చనిపోయి ఉన్నాడని,నా భర్త అతిగా మద్యం సేవించడం వలన లేదా వేరే ఇతర కారణాల వలన గాని చనిపోయి ఉంటాడని మ ృతుడి భార్య ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా రామక ృషా?పూర్ ఎస్సై జి.రాజశేఖర్ తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07
డిసెంబర్ 2025

### అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా.

## “గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇట్టబోయిన కనకచంద్రం”

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలక ృష?)డిసెంబర్06::మద్దూరు(దూల్మిట్ట) మండల పరిధిలోని గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఇట్టబోయిన కనకచంద్రం. వారు శు క్రవారం గ్రామపంచాయతీ ఆఫీస్ లో అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆశీస్సులతో అదే విధంగా మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్ లు గాగిళ్ళాపుర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించిన సందరరేగా వారికి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అన్నారు. తను గత 20 సంవత్సరాల నుండి క్రియాశీలక రాజకీయ కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం జరిగిందని, ప్రజా సమస్యల కోసం గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అనేక ధర్నాలు వంటి కార్యక్రమాలు చేసి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించిన సందరరే ఉందని. గాగిళ్ళాపుర్ గ్రామ అభివ ృద్ధి కోసం గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం, ప్రజాసేవ తన లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పయనిస్తున్నానన్నారు. మద్దూరు మండలంలోనే కనివిని ఎరగని విధంగా గాగిళ్ళాపుర్ గ్రామ అభివ ృద్ధి తన ధ్యేయంగా, గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి క ృషి చేస్తానని మాటిచ్చారు. గ్రామంలో పూర్తిగా అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతానని తెలియజేశారు. గ్రామ ప్రజలకు గ్రామంలోని అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు వారు తెలియజేస్తూ, గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివ ృద్ధి బాటలో నడిపిస్తానని, మీ అందరి సహాయ సహకారాలు ఆశీర్వాదాలు మాపై ఉంచి నన్ను గ్రామపంచాయతీ సర్పంచ్ గా గ్రామ ప్రజలందరూ తమ పూర్తి మద్దతు తెలుపుతూ అత్యధిక మెజారిటీతో మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య మరియు పార్టీ నాయకులు సుంకోజు శ్రీశైలం, బండి గణేష్, నరహరి, బాలమల్లు, భాస్కర్ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై పర్యవేక్షణ

ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివ ృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని సమగ్ర గిరిజనాభివ ృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లలోని గిరిజన పాఠశాలలలు/ సంక్షేమ వసతి గ ృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివ ృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్ ను ప్రారంభించడం చేయడం జరిగిందని, ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ వసతి గ ృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఫోటోలు యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషి స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు/ వసతి గ ృహ సంక్షేమ అధికారులు “ఎ.ఐ.” ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలు, నాణ్యతను పర్యవేక్షించడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ఫ్రీజ్ సిలిండర్ పేలి గాయాల పాలైన క్షతగాత్రులను పరామర్శించిన...



– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన అడవి ఆంజనేయులు స్వగ ృహంలో ఫ్రీజ్ సిలిండర్ పేలి ఒకసారి పెద్దఎత్తున మంటలు ఎగసి పడటంతో ఇద్దరు మహిళలు ఒక చిన్నారి కి తీవ్ర గాయాలైన సునీత,అశ్వినీ లను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పరామర్శించి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు...దీంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు కు తరలించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, పటేల్ శ్రీనివాసులు, బరాస ఆంజనే యులు,పాతపాలెం ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు



## దివ్యాంగుల దినోత్సవం రోజున పిల్లలకి ఆటపాటలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో నడపబడుతున్న వికాసం పాఠశాల (చెవిటి, మూగ,రేచీకటి) బాల బాలికలకు చేతులు మరియు కనుసైగల ద్వారా చదువుతోపాటు వారికి నచ్చిన క్రీడలలో నిషా?తులుగా చేయడానికి క్రీడా వస్తువులు అందజేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.దివ్యాంగుల దినోత్సవం రోజున భద్రాచలం పట్టణంలోని వికాసం పాఠశాల మూగ, చెవిటి, రే చీకటి పిల్లలతో పీవో దంపతులు సరదాగా గడిపి 60 వేల రూపాయల విలువగల క్రీడా సామాగ్రి టేబుల్ టెన్నిస్ సెట్, చెస్, క్యారం బోర్డ్, టెన్నికాయిట్ ఆట వస్తువులు అందించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో న్యూఢిల్లీ మోటా సంస్థ ద్వారా వికాసం స్కూల్ భద్రాచలంలో స్థాపించారని, ఆ సమయంలో కరోనా ఉండడం వలన 2022 ఏప్రిల్ మాసంలో పాఠశాల ప్రారంభమైందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏల ఆధ్వర్యంలో నడపబడుతున్న ఏ ఒక్క వికాసం పాఠశాలలో కూడా ఐటీడీఏ తరఫున ఆట వస్తువులు ఇవ్వడం జరగలేదని, ముఖ్యంగా టేబుల్ టెన్నిస్ క్రీడా సెట్టు 46 వేల వ్యయంతో కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందని, మొట్టమొదటిసారి భద్రాచలం వికాసం స్కూల్లోనే టేబుల్ టెన్నిస్ క్రీడనుప్రారంభించడంజరిగిందని అన్నారు. వికాసం పాఠశాల అభివ ృద్ధి చేసి అధిక సంఖ్యలో బాల బాలికలను చేర్చుకోవడానికి నిధుల కోసం మోటాసంస్థ న్యూఢిల్లీకి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలలో పనిచేసే సిబ్బందికి విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం కోసం ఐటిడిఏద్వారానిధులుసమకూరుస్తున్నామని అన్నారు.ఈ పాఠశాలల్లో 60 మంది బాలబాలికలు విద్యనభ్యసిస్తున్నారని, ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు క్లాసులు నడుస్తున్నాయనిఅన్నారు.ఆడపిల్లలు-38 మంది మగ పిల్లలు-22 మంది చెవిటి మరియు మూగ కలిపి-48 మంది, రేచీకటి-12 మంది పిల్లలు ఉన్నారని అన్నారు.ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ అరుణకుమారి, ప్రియాంక,క ృష?వేణి, అరుణ టీచర్లు పనిచేస్తున్నారని అన్నారు.

## సొంత గూటికి చేరిన దోనూరి వెంకట్ రామ్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోనూరి వెంకటరామిరెడ్డి మళ్లీ తన సొంత కాంగ్రెస్ పార్టీలో చేరాడని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి,పన్నాల రాజురెడ్డి బొంగు సాయికుమార్ రాసాల జంగయ్య పులిగిల్ల రాము బొమ్మ తిరుమల బొమ్మ రాములు ఆదిమూలం శీను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి సురుగు గౌరీ శ్రీను ఆధ్వర్యంలో తన సొంత గూటి కి చేరుకున్నాడు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నివాళులర్పించిన దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్రబాను.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలక ృష?)డిసెంబర్06::కొండపాక::కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని భారతరత్న డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందరరేగా అంబేద్కర్ యొక్క విగ్రహానికి దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను నివాళులు అర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, జీవితంలో అనేక సమస్యలను ఎదుర్కొని ప్రపంచంలోనే ఒక గొప్ప జ్ఞానవంతునిగా ఎదిగిన వ్యక్తి అని సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్క ృతిక నేపథ్యం కలిగి అన్ని రంగాలలో లోతైన జ్ఞానాన్ని సంపాదించి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచారని అన్నారు. ఆయన ఆశయ సాధనలను ఇండియాలో ఉన్న ప్రతి వ్యక్తి ఆచరించవలసినటువంటి అవసరం ఉందని ఆయన రచించిన రాజ్యాంగమును ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా అమలు చేయాలని స్వేఛ్ఛ్ సమానత్వము, సౌభ్రాత ృత్వం ను భారతదేశ ప్రజల మధ్యన సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి నివాళులు అర్పించిన.

నీలహల్లి సర్పంచ్ అభ్యర్థి విజయ్ కుమార్.. జోగులాంబ గద్వాల జిల్లా నీలాహల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాతగా సామాజిక న్యాయం,సమానత్వం, ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన “డాక్టర్” బీఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందరరేగా గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ఆవరణలో గ్రామ యూత్ తో కలిసి సర్పంచ్ అభ్యర్థి విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చేంజ్ పొలిటికల్ సిస్టం యూత్ సభ్యులు హైదరాబాద్ ఉరుకుందు,మునెప్ప,రాము,మని ఉరుకుందు,వెంకట్ ,చంద్రశేఖర్, ఈరన్న, గోపాల్,విజయేంద్ర, తిరుమలేష్,రాజు, నరసింహులు, తరేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## గడప గడపకు ప్రచారంలో పాల్గొన్న చెరువుగట్టు బి ఆర్ఎస్పార్టీసర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు మెంబర్లు





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:06 నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నడింపల్లి శ్రీను స్వామి మంజుల శనివారం ప్రచారంలో భాగంగా చెరువుగట్టు గ్రామ మహిళలు ప్రజలు పార్టీ నాయకులు పెద్దలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది ఈ ప్రచారంలో ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లా రమణ బాలక ృష? 5, 6 ,8 వార్డులలో ప్రచారం చేయడం జరిగింది





## మానే రామక ృష కే మీ ఓటు,అంటూ వినూత్నంగా ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం సర్పంచ్ అభ్యర్థి మానే రామక ృష? కే మీ ఓటు,అంటూ వినూత్నంగా ప్రచారం చేసిన రామక ృష? సతీమణి మానే లక్ష్మి సిపిఎం పార్టీ,జిడిపి పార్టీ,ఆదివాసి జేఏసీ మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ బలపరుచుతున్న మానే రామక ృష? లేడీ పర్సు గుర్తుకే మీ ఓటు అంటూ అందరి వ ృత్తి పనుల్లో భాగం పంచుకుంటూ వినూత్నంగా,మానే రామక ృష? సతీమణి మానే లక్ష్మి ప్రచారం చేశారు.భద్రాచలం ప్రజలు అందరూ మానే రామక ృష? కు మద్దతు,ఇస్తుండడంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పూజల లక్ష్మి. స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా రాజీవ్ స్మారక భవనంలో ఘనంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం రాజీవ్ స్మారక ఆర్గనేషన్ నల్ల నరసింహ సీనియర్ నాయకులు రావుల స్వామి చౌటుప్పల్ మున్సిపాల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల సత్తయ్య గౌడ్ ఊదరి యాదయ్య ఎండి ఎజాస్ ఉదరి మహేష్ బెడద లింగస్వామి నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మస్క్యులర్ డిస్ట్రోఫీ బాధిత కుటుంబాలకు వి2 హెల్ప్ చేయూత

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల్ లో కండరాల క్షీణత బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న వీటు హెల్ప్ యు సేవా సంస్థ ప్రతినిధులు కండరాల క్షీణత బాధితులకు సమాజం సహకారం అవసరమని వీటు హెల్ప్ యు వి2 సేవా సంస్థ ప్రతినిధులు కర్నాటి శ్రవణ్ కుమార్, బాలచంద్రారెడ్డి అన్నారు. కండరాల క్షీణత వ్యాధికి గురై ఇబ్బందులు పడుతున్న 50 మందిని గుర్తించి వారికి రూ ఒక లక్ష విలువైన నిత్యవసర సరుకులను వీటి హెల్ప్ యు సేవా సంస్థ ద్వారా చౌటుప్పల్ లోని జయశ్రీ గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు.కార్యక్రమంలో స్రవణ్ కుమార్, బాలచంద్ర రెడ్డి, కృష? ప్రసాద్ (కెపీ), అభిషేక్, హర్ష, కళ్యాణ్, సిరీష, కాసీం, సమీరా, కరా?టక నరసింహ, బాల కృష? తదితర వాలంటీర్స్ పాల్గొన్నారు. సివియర్ డిజేబుల్ వెలేరే సొసైటీ జిల్లా అధ్యక్షుడు కత్తుల బాలకృష? మాట్లాడుతూ వి2 సేవా సంస్థ కండరాల క్షీణత బాధితులకు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు





# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

పాపన్నపేట సర్పంచ్ అభ్యర్థి లింగం పేట పావని నరేందర్ గౌడ్ ప్రజాగొంతుక (పాపన్నపేట డిసెంబర్ 6 ) మండల కేంద్రమైన పాపన్న పేట అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లింగంపేట పావని నరేందర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్న పేట సర్పంచ్ అభ్యర్థి పావని నరేందర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ప్రతి ఇంటికి వెళ్ళి ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించే విధంగా స్థానిక ఎమ్మెల్యే సహకారం తో ముందుకు తీసుకెళ్తానని . గత పాలకు పదేళ్ళ కాలంలో జరుగని అభివృద్ధిని చేసి చూపిస్తానని . తమ అమూల్య మైన ఓటు బ్యాటు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. మైనం పల్లి హనుమంత రావు ఆశీర్వాదం తో ప్రజా సేవకురాలిగా పనిచేస్తానని . ప్రజలు తమ గుర్తు బ్యాట్ తో పాటు ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం: కలెక్టర్

ప్రజాగొంతుక(పాపన్నపేట డిసెంబర్ 6) జిల్లాలో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు.పాపన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యా సామర్థ్యాలను పరీక్షించిన అనతరం పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రతిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష?)డిసెంబర్06::మద్దూరు(దూల్మిట్ట) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందరరేగా మద్దూరు మండల కేంద్రంలో మండల కమిటీ అధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మరియు మండల కార్యదర్శి ఎండి షఫీ, మండల కమిటీ సభ్యులు, అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టబోయిన కనకచంద్రం లు మాట్లాడుతు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి. అంబేద్కర్ గారు అణగారిన వర్గాల అభివృద్ధి, సమాన హక్కులు, విద్యా ప్రసారం, మహిళలకు సాధికారత %--% ఇవన్నీ అంబేద్కర్ గారి కృషితో దేశంలో కొత్త దారులు, రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, స్వేఛ్ఛ, సమాన అవకాశాలు కల్పించింది. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు ఆయన చూపిన మార్గం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది. అంబేద్కర్ గారి ఆశయాలు మనందరికీ స్ఫూర్తి. సమానత్వం, న్యాయం, సోదరభావం నెలకొనే భారత నిర్మాణమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ఆదర్శ వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అల్ల రమేష్, పిట్టల నరేష్ నాయకులు పిడిశెట్టి రాజు, శ్రీకాంత్, ప్రశాంత్, శ్రీనివాస్, బండి గణేష్, మేక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రేవూరు 12వ వార్డు అభ్యర్థిగా

## కొమ్ము మహేష్ (బీటెక్) నామినేషన్ దాఖలు



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రేవూరు గ్రామ పంచాయితీ వార్డు ఎన్నికలు, రేవూరు 12వ వార్డు అభ్యర్థిగా కొమ్ము మహేష్ (బీటెక్) నామినేషన్ దాఖలు, సూర్యాపేట జిల్లా, మేళ్లచెర్వు మండలం, రేవూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 12వ వార్డుకు గాను, కూటమి తరపున వార్డు సభ్యులు అభ్యర్థిగా కొమ్ము మహేష్ (బీటెక్) శుక్రవారం నాడు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందరరేగా కొమ్ము మహేష్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "12వ వార్డులో నివసిస్తున్న గౌరవనీయ ఓటర్లందరూ నా విజయం కోసం సహకరించాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను. రేవూరు గ్రామ పంచాయతీకి నిస్వార్థంగా సేవ చేసే అదృష్టాన్ని నాకు కల్పించాలని అభ్యర్థిస్తున్నాను. వార్డు అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాను." అని విజ్ఞప్తి చేశారు.కొమ్ము మహేష్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ఆయన మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వార్డు ఎన్నికల్లో కొమ్ము మహేష్ గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుక



జగిత్యాల జిల్లా డిసెంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో శనివారం విశ్వ మేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా లో గొల్లపెల్లి మండల కేంద్రం లో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహా నికి పువ్వులు వేసి నివాళీలు అర్పించరు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా, దళితుల బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహాయోధుడనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో చిర్ర దిలీప్ న్యాయవాది, జేరిపోతుల నరేష్, కోమల్ల జలంధర్,ఎనగందుల సురేష్,వేల్పుల రాజేష్, ముప్పాల మహిపాల్, గొల్లపల్లి వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మడి నరసయ్య జీవితం ఆధారంగా రూపొందుతున్న

మహదావీత బయోపిక్ గ్రాండ్ లాంచ్ మహోత్సవం సందడి! భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం పినపాక ప్రజా గొంతుక న్యూస్తే డిసెంబర్ /6 పాల్వంచ మండలంసామాజిక సేవ, ప్రజా పోరాటాలు, విలువల కోసం నిస్వార్థంగా నిలబడిన విప్లవ నాయకుడు గుమ్మడి నరసయ్య జీవితాన్ని వెండితెరపైకి తీసుకురావడానికి సిద్ధమవుతున్న ఈ ప్రతిష్టాత్మక సినిమా ప్రారంభోత్సవం విశేషంగా, వైభవంగా జరిగింది.ఈ చారిత్రాత్మక సందరానీకి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై నరసయ్య జీవిత పోరాటాలకు స్వగతం పలికారు. ప్రజల కోసం గడిపిన నాయకుడి కథను భవిష్యత్తు తరాలకు చేరవేయాలనే ఆలోచనను ఆయన ప్రశంసించారు.సినిమాకు ప్రత్యేకతలు కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించడం ఈ చిత్రానికి అదనపు భారీ గుర్తింపు తీసుకొస్తోంది. క్రియేటివ్ విజన్‌తో ప్రసిద్ధి చెందిన దర్శకుడు పరమేశ్వర్ ఈ చిత్రాన్ని రూపుదిద్దుతున్నారు.నరసయ్య జీవితం, ఆయన భావజాలం, ప్రజా పోరాటాలను అత్యున్నత స్థాయిలో చూపించేందుకు జాతీయ స్థాయి టెక్నికల్ టీమ్ పని చేస్తున్నట్లు తెలియజేశారు.లాంచ్‌కు హాజరైన ప్రముఖులు.ఈ కార్యక్రమానికి ప్రతిష'ను చేకూర్చుతూ ముఖ్య అతిథులుగా హాజరైన వారు:రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి .పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఉప ముఖ్యమంత్రి సతీమణి నందిని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాజీ జిల్లా అధ్యక్షులు ఫారెస్ట్ డౌలప్మెంట్ కోఆపరేషన్ చైర్మెన్ పోదెం వీరయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఇతర ప్రజా ప్రతినిధులు, సినిమా ప్రముఖులు, సాంస్కృతిక రంగానికి చెందిన నాయకులు, య



# శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని జాతర దర్శించుకున్న

- పార్లమెంటు సభ్యురాలు డీకే.అరుణమ్మ- యువ నాయకురాలు డీకే.స్నిగ్ధ రెడ్డి- మల్దకల్ మండల బిజెపి అధ్యక్షులు తిరుపతిరెడ్డి- గౌళ్ళ నరసింహులు బిజెపి నాయకులు



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందరరేగా నేడు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ, బిజెపి యువ నాయకురాలు స్నిగ్ధరెడ్డి, మల్దకల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, గౌళ్ళ నరసింహులు, స్వామి సన్నిధిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదానం తరం అర్చకులు పళ్ళు పూలు సమర్పించి ఘనంగా స్వాగతం పలికారు. వీరి వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: బింతల మధుకృష్ణ
ఆదివారం07
డిసెంబర్ 2025



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:06 భారత రాజ్యాంగ నిర్మాత, దళిత ,గిరిజన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందఠరేగా హాలియా పట్టణంలోని స్థానిక  మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి..పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మిట్టపల్లి వాసులు, తక్కెలపల్లి సైదులు, శీను, నకిరేకంటి సైదులు మాదిగ, గార్లపాటి గోవర్ధన్, శివ, కోటేషు, వంశి, చిన్న సైదులు, బిక్షమయ్య, రాము, కార్తీకు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు శ్రీకృష? స్వామిని దర్శించుకున్న



-గద్వాల జిల్లా ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల పూజిత- జోగులాంబ గద్వాల జిల్లా డిసెంబర్ 6 (శనివారం): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల్ సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష? స్వామిని నేడు శనివారం గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల పూజిత సందర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తికి ఆలయ అర్చకులు పూర?కుంభ స్వాగతం పలికారు దేవాల యంలో అర్చనలు నిర్వహిం చారు. అనంతరం న్యాయమూర్తిని శాలువా తో ఘనంగా సత్కరించారు.



## భవిష్యత్ తరాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయం

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: భవిష్యత్ తరాలకు  భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయమని  రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శనివారం  జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ 69 వ వర్ధంతి సందఠరేగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దళిత జాతి ముద్దు బిడ్డగా, సమాజంలో అణగారిన అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన క ృషి ఎనలేనిదని ఆయన ఆశయ సాధనకు క ృషి చేయాలని చెప్పారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించాడని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సంఘ సంస్కర్తగా, విద్యావేత్తగా దళిత, బడుగు, బలహీన క ృషి వర్గాల అభ్యున్నతికి క ృషి చేసి, వారి ఆరాధ్య దైవంగా నిలిచారని అన్నారు. అంటరానితనాన్ని దూరం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.ఏ ఒక్కరి కోసం కాకుండా దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా క ృషి చేసిన అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి తరానికి ఎంతో మార్గదర్శకంగా ఉంటుందన్నారు.ఆయన చూపిన బాటలో నడిచి ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవం అన్నారు. ఓటు హక్కును కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ లతోపాటు బీసీలకు రిజర్వేషన్ కూడా వచ్చేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, భైరబోయిన శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, జిల్లా మైనార్టీ నాయకులు సాజీద్, రిటైర్డ్ ఎస్సై అబ్దుల్లా,బొప్పని శ్రీకాంత్,ఎం, క ృష?, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు, మద్యానికి ఆశపడవద్దు...
## గ్రామాన్ని ఆగం చేసుకోవద్దు...



ప్రజా గొంతుకు వర్ధన్నపేటగ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, గ్రామ అభివృద్ధి కోసం పని చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరిన ఎమ్మెల్యే నాగరాజు ..వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం, కాశగూడెం, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమూద్ ఆయుబ్  వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు....ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



## బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి

### పూల మాలలు వేసి నివాళులు అర్పించిన.

భీమ్ ఆర్మీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బల్గేర మోజెష్.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బాబా సాహెబ్ అంబెడ్కర్ సర్కిల్ లో భారత్ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెడ్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా.  అయన విగ్రహానికి ఘనంగా  పూల మాలలు వేసి నివాళులు అర్పించిన.   భీమ్ ఆర్మీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బల్గేర  మోజెష్..ఈ కార్యక్రమంలో  ప్రభాకర్, రాజేష్, దేవన్న, పర్శరాం, కిరణ్, వీర్రాజ్, తదితరులు పాల్గొన్నారు.



## -ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత - బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

- గువ్వలదిన్నె గ్రామంలో -పూలమాలలు వేసి నివాళులు అర్పించిననాయకులు -కేటీ దొడ్డి మండల ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్యమాదిగకాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్జోగులాంబ గద్వాల కేటి దొడ్డి మండల%శీ% గువ్వలదిన్నె గ్రామంలో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎన్నికలుజరుగుతున్నాయని,రాజ్యాంగంలోపొందుపరిచిన హక్కులు,చట్టాల వల్ల భారతదేశఅభివ ృద్ధికి పునాదిగా నిలబెడుతుందని అన్నారు.అంబేద్కర్ ఆశయా లను ఆలోచన విధానాలను కొనసా గించినప్పుడే అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైననివాళు లుఅనిఅన్నారు.గ్రామంలోని ప్రజలంతా కుల మతాలకు అతీ తంగా కలిసిమెలిసి అన్నదమ్ముల వలె ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో గువ్వలదిన్నెగ్రామఅధ్యక్షులుమాషప్ప,సి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు, నరసింహులు, మహాదేవ్,సి వీరేష్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలనికోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజాసేవ లక్ష్యంగా సర్పంచి ఎన్నికలలో పోటీ చేస్తున్నామని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్య అడిగి తెలుసుకుని వాటి పరిష్కారమే ముఖ్యంగా ముందుకు వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించి గ్రామ అభివృద్ధికి పునాది వెయ్యాలని వేడుకున్నారు.

## ప్రతిక్షణం మీకోసం పనిచేస్తా..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజల ఆశీర్వాదంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి పనులు చేస్తామని, పేరబోయిన కళ్యాణి పరుశు రాములు అన్నారు. డిసెంబర్ 14న జరిగే ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు  ఓటేయాలని, ప్రతి క్షణం తమ సొంత ఇంటి ఆడబిడ్డల అండగా ఉంటానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, ప్రతిక్షణం ఊరికి అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఊరిలో ఏ సమస్య వచ్చినా సొంత ఇంటి ఆడబిడ్డలా, సైనికురాలిగా ముందుంటానని ఆమె ప్రతిజ్ఞ చేశారు. తమకు వచ్చిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని వేడుకున్నారు.



## మమ్మల్ని గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు ఒగ్గు కవిత రాజు అన్నారు. బచ్చన్నపేట మండలం, లింగంపల్లి గ్రామ  సర్పంచిగా పోటీ చేస్తున్న వారికి ఉంగరం గుర్తు రావడంతో ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో సర్పంచిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. తమను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా తమను ఆశీర్వదించాలని కోరారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, అభివృద్ధికి నాంది పలకాలని కోరారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలుఅందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.